ఎంచుకుంటూ పోతె ఎన్నెన్నో లోపలు

తలచుకుంటూ చాలు గుండెల్లో గునపాలు

రగులుతున్నవి ఎదలు పగలతో సెగలతో

స్వార్థమున్నప్పుడే కోపాలు తాపాలు

నిన్ను నీవొకసారి లోలోనచూసుకో

ఎన్నగలవ ఎవరిలోనైన లోపాలు

మానవుని సేవయే మాధవుని సేవగా

మనసారా ఎంచితే మలిగేను పాపాలు

'మోహనా' చంద్రునిలో మచ్చ చూడకోయి

విరియు వెన్నెలలో ఎన్నెన్ని మురిపాలు

తుమ్మా రామోహనరావు